# 2006: హిందీ సినిమాల రివ్యూ - by SKU

Back Home

ఈ పేజీని పంపండి

2006 వెళ్ళిపోతోంది.. 2007 వస్తోంది.. ఒక్కసారి 2006 సంవత్సరం లో నాకు నచ్చినవి, నచ్చనివి (సినిమాల్లో) ఏమిటో చూస్తే..

ముందు నచ్చినవి:

1. Lage Raho Munnabhai: ఒక పాజిటీవ్ థింకింగ్ తో తీసిన చిత్రం గా నాకు చాలా నచ్చింది. అర్షాద్ వార్సీ కి మరికొంత ప్రాముఖ్యం ఇచ్చి వుంటే మరింత బాగుండేది, అయినప్పటికీ ఈ విధం గా కూడా నాకు నచ్చింది.

2. Omkara: విశాల్ భరద్వాజ్ నాకు ఎప్పటినుండో అభిమాన దర్శకుడు. ఆ అభిమానం మరింత పెరిగేలా చేసింది ఈ చిత్రం. సైఫ్ ఆలీ ఖాన్, కొంకణా సేన్ శర్మ ల పవర్ ఫుల్ రోల్స్ తో నేను కనపడిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మిస్ అవద్దు అని చెప్పిన చిత్రం.

3. Dor: నగేష్ కుకునూర్ రీమేక్ చేసినా, ఒరిజనల్ కన్న అద్భుతం గా రీమేక్ ని రూపొందించారు. ఒరిజినల్ చిత్రం లో నాకు నచ్చని భర్త పోయిన భార్య నెత్తి మీద సిందు కుండ బైపు లో కాకుండా ఒక వ్యక్తిత్వం తో తన చిత్రం లోని ప్రధాన పాత్రలని ఆయన మలచారు. అయేషా తకియా, గుల్ పనాగ్ లు చక్కగా నటించారు.

4: Rang De Basanti: చిత్రం క్లైమాక్స్ ఈ చిత్రం నా అభిమాన చిత్రం కాకుడా అడ్డుపడింది. నాకు చంపుకోవటాలు, చంపటాలు కారణం ఏమైనప్పటికీ అర్ధం కాని విష్యం. ఈ చిత్రం లో మాధవన్ పాత్ర కనుమరుగవ్వటం తోనే చిత్రం మొత్తం గతి తప్పింది. అయినప్పటికీ, చక్కటి సంగీతం, అమీర్ ఖాన్ చరిష్మా, సిద్ధార్ధ్ stylish నటన నాకు చాలా నచ్చాయి.

5. Bas Ek Pal: దర్శకుడు ఈ చిత్రాన్ని ఈ విధం గా ఎందుకు ముగించారో నాకు అస్సలు అర్ధం కాలేదు. ఆ ముగింపు మరోలాగ వుండి వుంటే తప్పనిసరి గా ఇది ఒక ఆసక్తికరమైన చిత్రం. చక్కటి సంగీతం తో నాకు నచ్చిన చిత్రం.

6. Gangster: మహేష్ భట్ కాంప్ నుండి వచ్చిన మరో చక్కటి సంగీతం కల చిత్రం. సంగీతం మాత్రమే కాదు, కంగనా, షైనయ్ అనే ఇద్దరు ఆణి ముత్యాలు కూడా ఈ చిత్రం లో వున్నారు. ఇద్దరూ కూడా అద్భుతం గా నటించిన చిత్రం చక్కటి screen-play తో నాకు నచ్చింది.

7. Pyar Ke Side Effects: మలికా శరావత్ తన అందాల అరబోత కి కాక నటన చూపించటానికి నటించిన ఈ చిత్రం లో డైలాగులు, థీమ్, దర్శకుడి టేకింగ్ నచ్చటం వలన ఇది నా అభిమాన Top 10 లో చోటు సంపాదించింది. పాటలు కూడా బాగున్నాయి.

8. Khosla Ka Ghosla: లాండ్ మాఫియా గురించి తీసిన ఈ చిత్రం అనుపమ్ ఖేర్, రన్వీర్ ల నటన నచ్చటం తో ఈ లిస్ట్ లో వుంది. లాండ్ మాఫియా సమస్య కి వాళ్ళ పరిష్కారం కొంచెం

లాజిక్ లేనిది అనిపించినా, ఆసక్తికరం గా తీసారు దర్శకుడు.

9. Don: షారూఖ్ అంకుల్ అయిపోయారు అనుకుంటుండగా, వచ్చింది ఈ రీమేక్. ఒరిజినల్ Don నుండి కథ ని మార్చటం వలన నాకు ఈ చిత్రం నచ్చింది. షారూఖ్ విలన్ గా బా చేస్తారు. ఇంకులో style వుంది, చక్కటి అమ్మాయిలు వున్నారు, అన్నిటికన్నా నా అభిమాన నటుడు షారూఖ్ వున్నారు, అందుకని నాకు నచ్చింది.

10.Ankahee: ఈ slot లో Dhoom-2 వుంచాలో ఈ చిత్రం వుంచాలో చాలా సేపు ఆలోచించాల్సి వచ్చింది. ఆఖరికి ఇదే గెలిచింది. నచ్చటానికి కారణం? చక్కటి సంగీతం, "అర్థ్" తరహా కథ అయినా, ఆసక్తికరం గా మలచిన దర్శకుడి ప్రతిభ.

నచ్చనివి:

1. Kabhi Alvida Na Kehna: నచ్చకపోవటానికి కారణం, మూడున్నర గంటల నిడివి, అర్థం పర్థం లేని పాత్రలు, పైగా వారి అసంబద్ధ చర్యలకి ఇచ్చిన సుఖాంతం. షారూఖ్ ఖాన్ ని భరించలేని అతి కొద్ది చిత్రాలలో ఇది ఒకటి.

2. 15 Park Avenue: పేరు గొప్ప ఊరు దిబ్బ అంటారు చూడాండి అలాగ అనిపించింది ఈ చిత్రం చూసినప్పుడు. చక్కటి ప్రతిభ కల నటి అయిన కొంకణా సేన్, ఆమె మాతృశ్రీ దర్శకత్వం అనగానే ఎన్నో అంచనాలతో చూస్తే, చెప్పలేనంత బోర్ కొట్టించిన చిత్రం ఇది.

3. Krissh: నచ్చకపోవటానికి కారణం హృతిక్ రోషన్ కాదండోయ్! వాళ్ళా papa. సూపర్ హీరో చిత్రం అనుకుని వెళ్తే, అక్కడ కనపడేది మూడు ఒంతులు పాత కంపు కొట్టే బోరింగ్ లవ్ స్టోరీ.

4. Phir Hera Pheri: ప్రియదర్శన్ చిత్రం Hera Pheri ఇంకా మది లో ఫ్రెష్ గా వుండటం తో ఈ చిత్రం కూడా బాగుంటుందనే ఆశ తో చూస్తే, మధ్య లో లేచి వచ్చేంత బోర్ కొట్టించి / చిరాకు తెప్పించిన చిత్రం.

5. Chingaari: సుస్మితా సేన్ మీద అభిమానం తో చూసి, ఆమె వీరాంగలకి భయపడినంత పని చేసిన చిత్రం ఇది. చెత్తన్నర చెత్త డైరెక్షన్, సుస్మిత అసలు ఈ పాత్ర ఎందుకు ఒప్పుకున్నారో అనే అనుమానం కలిగించిన చిత్రం.

నటులు:

హృతిక్ రోషన్ కొంచెం మూస లో పడిపోతున్నట్టు అనిపించిన సంవత్సరం ఇది. షారూఖ్ ఖాన్ తన భజన గుంపు లోంచి ఎప్పుడు బయటకి వచ్చి, చక్కటి నటన కి అవకాసం వున్న పాత్ర చేస్తారా అని ఎదురు చూపులు కొనసాగిన సంవత్సరం ఇది. సైఫ్ ఆలీ ఖాన్ వుంటే ఆ చిత్రం లో తప్పక ఏదో ఒకటి ఆసక్తి కరం గా వుండచ్చు అని ఆశ మొదలైన సంవత్సరం ఇది. షనయ్ అహూజా నా అభిమాన నటుడు గా స్థిరపడిన సంవత్సరం. ఇర్ఫాన్ ఖాన్ నుండి ఏమీ లేని సంవత్సరం. అభిషేక్ బచ్చన్ మీద సాఫ్ట్ కార్నర్ ఎక్కడో మొలకెత్తిన సంవత్సరం. సల్మాన్ ఖాన్ ని మరచిపోవటం

మొదలెట్టిన సంవత్సరం కూడా.

నటీ మణులు:

ఏం మణులో.. మణులు అనదగ్గ నటి ని వెతకటం కష్టం కానీ, మనకి వున్న వారిలో, ప్రియాంక చోప్రా ని కొంచెం ఎక్కువే చూసాను ఈ సంవత్సరం. ఓవర్ ఏక్షన్ కాజోల్ మళ్ళీ తెర మీదకి వచ్చారు. రాణీ కొంచెం ఆ చోప్రా కాంప్ నుండి బయటకి వచ్చి, మంచి దర్శకుల దగ్గర పని చెయ్యాలి లేకపోతే, వచ్చే సంవత్సరం రాయబోయే year-end రివ్యూ లో అసలు ఆమెని తలవను కూడా తలవను (సూరమ్మ శపథం) కొంకణా సేన్ శర్మ, కంగనా బాగా నటిస్తారు అని నమ్మకం కలిగింది.

సంగీతం:

ముక్కు తిమ్మన హిమేష్ రేష్మియా కొంచెం జోరు తగ్గించటం తో మళ్ళీ సంగీతం వినటం మొదలెట్టాను. Pritam చాలా మటుకు నా అభిమానం చూరగొన్న పాటలని రూపొందించినప్పటికీ, అధికశాతం అవి కాపీ పాటలు అవటం నిరుత్సాహకరం. అను మలిక్ పాపం మళ్ళీ తెర మీదకి రావటానికి ప్రయత్నించారు కానీ, పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. జతిన్-లలిత్ విడిపోయిన సంవత్సరం ఇది. నాకు నచ్చిన 10 పాటలు:

1.Jaane Kya (Pritam - Pyar Ke Side Effects)
2. Ya Ali (Pritam - Gangster)
3. Beedi (Vishal Bharadwaj - Omkara)
4. Aa Paas Aa (Pritam - Ankahee)
5. Tere Bin (Pritam - Bas Ek Pal)
6. Rang De Basanti (AR Rahman - Rang De Basanti)
7. Bande Mein Tha Dum (Shantanu Moitra - Lage Raho Munnabhai)
8. Yun Hota To Kya Hota (Viju Shah - Yun Hota To Kya Hota)
9. Hai Ishq Yeah Kya Ek Khata (Pritam - Bas Ek Pal)
10. Chand Sifarish (Jatin-Lalit - Fanaa)

---

మీ సూచనలూ, సలహాలూ రచయిత్రి SKU కి తెలియచేయండి.